**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 15 జూన్, 2019.

**కా॥ టి.సుబ్బారెడ్డి మృతికి సంతాపం**

సిపిఐ(యం) విజయవాడ నగర సీనియర్ నాయకులు కామ్రేడ్ టి.సుబ్బారెడ్డి గారి మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

విజయవాడ నగరంలో సిపిఐ(యం) పార్టీ అభివృద్ధికి కా॥ టి.సుబ్బారెడ్డి ఎంతగానో కృషి చేశారు. ముఖ్యంగా ముఠా కార్మికులు, ఇతర అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. సుదీర్ఘ కాలంపాటు సిఐటియు నగర అధ్యక్షులుగాను, సిపిఐ(యం) పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులుగాను బాధ్యతలు నిర్వహించారు. విజయవాడ నగర పాలక సంస్థలో కార్పొరేటర్‌గా ఎన్నికై ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. కష్టజీవుల సమస్యలు పరిష్కారానికి మార్క్సిస్టు సిద్ధాంతమే దారి చూపుతుందని నమ్మి కడవరకు అదే విశ్వాసంతో కొనసాగారు. ఆయన లేని లోటు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి